జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం 17,డిసెంబర్,2024

# మెనూ పాటించడంలేదని రెసిడెన్షియల్ హాస్టల్ సిబ్బందిని సస్పెండ్ చేసిన కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.16,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంత రావు.మధ్యాహ్న భోజనంలో కొత్త మెనూ పాటించడం లేదని,గుడ్లు సరిగా లేవని,పెరుగుకు బదులు మజ్జిగ పెడ్తున్నారని,పిల్లలతో పనులు చేయిస్తున్నారని కేర్ టేకర్ రమేష్ను సస్పెండ్ చేసిన కలెక్టర్.స్కూల్ ప్రిన్సిపల్కి షోకాజ్ నోటీసులు జారీ.

# యాదగిరిగుట్టలో ప్రారంభమైన ధనుర్మాస వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:-

తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస వేడుకలు ప్రారంభమయ్యాయి.నేడు సోమవారం నుండి ధనుర్మాస ఉత్సవములు ప్రారంభమయ్యాయి.తేదీ 16.12.2024 నుండి తేదీ 14.01.2025 వరకు 30 రోజుల పాటు ధనుర్మాస ఉత్సవములు అతి వైభవంగా బాహ్య ఉత్తర మాడవీధులందు నిర్వహించబడుతున్నట్లు ఆలయ ఈవో భాస్కర రావు తెలియజేశారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం లో దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలని రంగారెడ్డి కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన దివ్యాంగులు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16 :
శేరిలింగంపల్లి నియోజకవర్గం లో దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలని దివ్యాంగుల పట్టణ సమైక్య సంఘం అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో దివ్యాంగులకు ఎలాంటి భవనాలు లేవని ప్రతినెల సమైక్య సమావేశాలు జరుపుకుంటున్న మాకు భవనాలు లేక ఫుట్పాతుల పైన చెట్ల క్రింద వానకు తడిసి ఎండకు ఎండి ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నామని మా దివ్యాంగులపై దయవుంచి నియోజకవర్గంలో దివ్యాంగుల భవనం కట్టించాలని దాని ద్వారా



చాలామందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ శ్రీనివాసులు రషీద్ కుమార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా బడుగు నరసింహ నియమామికం



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నూతన కమిటీలను నియమామిక పత్రం అందజేశారు . ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక రిజిస్ట్రేషన్ నె ం 184/2023 తెలంగాణ చేనేత ఐక్యవేదిక నూతన జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా భువనగిరి అర్బన్ కాలని బడుగు నరసింహ గారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది పద్మశాలి జాతి శ్రేయస్సు కోసం ప్రగతి కోసం హక్కుల సాధన కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని చేస్తారని ఆశిస్తూ మీకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భింగి బిక్షపతి కటకం వెంకటేశంఅధ్యక్షులు జిల్లా చేనేత ఐక్య వేదిక రఘునాధపురం చించు నాగభూషణం బింగి రాములు చిట్టిపూలు శ్రీధర్ ఎలిమినేటి కుమార్ అమృతం ఆంజనేయులు శ్యామల కనకరాజు సహకరించి అందరికీ అభినందన తెలిపారు..

# ప్రజా పాలన దరఖాస్తుదారుల లో అర్హులందరికీ ప్రభుత్వ సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలి

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16 బ్యూరో :
ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ని తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గా లు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకోసం ప్రవేశపెట్టిన 6 ఆరు ముఖ్య పథకాల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన సమావేశాలు నిర్వహించారు.

ఈ సమావేశాలలో అభయ హస్తం పేరుతో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు మొదలగు పథకాలకు గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి 2024జనవరి 6 వ తేదీ వరకు జరిగిన ప్రజా పాలన సమావేశాలలో ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు.

రెండు వందల 200 యూనిట్స్ లోపు విద్యుత్ వినియోగించిన వారికి ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ప్రతినెల 2500 రూపాయల ఆర్థిక సాయం,కొత్త రేషన్ కార్డులు మంజూరు, రైతు భరోసా పథకాలకు ప్రజలు అధిక సంఖ్యలో దరఖాస్తులు చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కూడా పైన తెలిపిన పథకాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు.


అధిక సంఖ్యలో ప్రజలకు ఉచితవిద్యుత్, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుతున్నప్పటికీ, సాంకేతిక, టెక్నికల్ కారణాలవల్ల భద్రాచలం ప్రాంతంలో ఇంకా అనేకమంది ప్రజలకు పైన తెలిపిన పథకాలు అందకపోవడంతో వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సాంకేతిక కారణాల వల్ల సహాయం అందక ఇబ్బందులుపడుతున్నఅర్హులైనప్రజలకుప్రభుత్వ పథకాలు అందేవిధంగాచర్యలుతీసుకోవాలనిప్రజలు కోరుతున్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన గోలి నరేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

బీబీనగర్ పట్టణ కేంద్రంలో సంజీవయ్య కాలనీ కి చెందిన పొట్ట ( కావాలి ) యాదగిరి సోమవారం రోజున ఉదయం స్వర్గస్థులు కావటం జరిగింది.వారి పార్థివ దేహాన్ని సందర్శించి,వారి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయాన్ని అందజేసిన బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి.

ఈకార్యక్రమంలో సంజీవయ్య కాలనీ మాజీ అధ్యక్షుడు పొట్ట వెంకటేష్,మాజీ వార్డు సభ్యులు పొట్ట అంజి,పాశం



మహిపాల్,కట్ట వినోద్,పాశం రమేష్,పొట్ట అంజయ్య, పొట్టబాలయ్య,ఒగ్గు నాగరాజు,అనిల్,వినయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సమస్యలు పరిష్కరించాలి

(మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్)
మునగాల : తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో డిసెంబర్ 17న ( రేపు ) జరుగుతున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎల్ నాగార్జున వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

సోమవారం ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం



మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతి సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని . జీవో నెంబర్ 51 ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాలను రద్దు చేయాలని కేటగిరీల వారిగా వేతనాలను పెంచాలని కరోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యం పై చర్యలు తీసుకోవాలని . ప్రభుత్వం స్పందించి తక్షణమే గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగ సంఘాల జేఏసీతో చర్చలు జరపాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన,పోరాటాలతో పాటు నిరవధికసమ్మెకు సిద్ధమవుతామని తెలియజేసినారు. డిసెంబర్ 17న జరుగుతున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు.

# కొంతాన్ పల్లి లో గైనిభైటి ప్రవీణ్ గౌడ్ గురు స్వామి - అధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ

మెదక్ జిల్లా ప్రతినిధి,
డిసెంబర్ 16 (జనసముద్రం న్యూస్ ):-
హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి మహాపడి పూజ ఆదివారం ఉదయం కొంతాన్ పల్లి లో గైనిభైటి ప్రవీణ్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 15వ తేదీ ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి 18మెట్ల కు మహా పడి పూజ అభిషేకంచేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గైనిభైటి ప్రవీణ్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప పూజా సాంప్రదాయం కొంతాన్ పల్లిలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. కేరళలోని శబరిమలై హిందువుల ప్రధాన యాత్రా స్థలాలలో ప్రధానమైనది అని అన్నారు. శబరిమలైలో అయ్యప్పను బ్రహ్మచారిగా పూజిస్తారనీ తెలిపారు. కేరళలోనే కుళతుపుళలో అయ్యప్ప ను బాలుని రూపంలో అర్చిస్తారన్నారు. అచ్చున్ కోవిల్లో పుష్కల, పూర్ణ అనే దేవేరుల సమేతుడైన అయ్యప్పను పూజిస్తారనీతెలిపారు. శబరిమలైలోని అయ్యప్ప సన్నిధికి భక్తులు దర్శనార్థులై వెళుతుంటామని తెలిపారు. శ్రీ విఘ్నేశ్వర అదంగ పూజ, శ్రీ విఘ్నేశ్వరఅశ్టోతరశతనామావళి,శ్రీ సుబ్రహ్మన్యేశ్వర




స్వామి అన్న పూజ, శ్రీ సుబ్రహ్మన్యేశ్వర స్వామి అశ్టోతర శతనామావళి, శ్రీ అయ్యప్ప స్వామి అన్న పూజ, శ్రీ అయ్యప్ప స్వామి అశ్టోతర శతనమావళి, శ్రీ అయ్యప్ప స్వామి శరను ఘోష వినిపిస్తుందనీ తెలిపారు. హరిహరసుతుడు అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే భక్తులు నెయ్యాభిషేకం క్రతువును విశిష్టమైందిగా భావిస్తారనీ తెలిపారు. ఇరుముడిలో తీసుకెళ్లే నేతితో స్వామికి అభిషేకం నిర్వహిస్తారనీ అన్నారు. అయ్యప్ప మాలను ధరించి దీక్ష చేసే భక్తులు నిత్యం స్వామినామ స్మరణతోనే జీవిస్తారనీ తెలిపారు. శరణఘోషలు, భజనలతో స్వామిని పూజిస్తూ 41 రోజుల పాటు కఠిన దీక్ష చేస్తారనీ.

# ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

(జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి //హుజురాబాద్)
బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని 42 శాతం రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో హుజురాబాద్ అంబేద్కర్ వేదికగా సత్యాగ్రహ దీక్ష



చేపట్టడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమానికి జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి హాజరై మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్బండ శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్, సంధేల వెంకన్న,న్యాయవాది ముక్కెర రాజు, చిందం సునీత, తేజశ్రీ, అశ్విని, హుజురాబాద్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సొల్లు బాబు ,బి ఎస్ పి నియోజకవర్గ నాయకులు మొగిలయ్య,రాంరాజేశ్వర్తదితర పార్టీల నాయకులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రజా పాలనలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఏకశిలా నగర్ అసోసియేషన్ సభ్యులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.16)
జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో కొర్రెముల ఏకశిలా నగర్ అసోసియేషన్ సభ్యులు తమకు న్యాయం జరిగేలా చూడండి అంటూ ప్రజా పాలనలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధి కొర్రెల ఏకశిలా నగర్ లో కొర్రముల రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 739 నుండి 749 వరకు 140 ఎకరాల భూమిలో 1985లో వెంచర్ వేశారని 2006లో ఒక బిల్డర్ తప్పుడు పత్రాలు సృష్టించి పాసుపుస్తకాలు పొందారని ఆరోపించారు

సదర్ బిల్డరు అప్పటినుండి నిజమైన ప్లాట్ ఓనర్స్ ను భయభ్రాంతులకు గురి చేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి వారిపై



చర్యలు తీసుకోవాలని నిజమైన ప్లాట్ ఓనర్స్ కు ఇల్లు నిర్మించుకునే విధంగా పర్మిషన్ ఇవ్వాలని తప్పుడు పత్రాలతో నిజమైన ఏకశిలా నగర్ అసోసియేషన్ ప్లాట్ ఓనర్స్ ఇబ్బంది పెడుతున్న ఆ బడా బిల్డర్ పై చట్టపరిధిలో తగిన చర్యలు




తీసుకోవాలని కలెక్టరుకు వినతి పత్రంలో సమర్పించామని మీడియా కు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏకశిలా నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ ఫంక్షన్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



జనసముద్రండిసెంబర్16: డిండి: నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొడుగు రాజు స్థానిక విఏఎస్ఫంక్షన్హాల్లో చిన్నారులకు సోమవారం ఏర్పాటుచేసిన

నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు,పట్టణ బిఆర్ఎస్ యువజన విభాగ అధ్యక్షుడు ఎండి రషీద్,సీనియర్ నాయకులు బల్మూల తిరుపతయ్య,సీమర్ల వెంకటయ్య,తండు చంద్రయ్య గౌడ్,బాసిత్,కాసుల ఐలేష్ చారి, జయవర్ధన్,జంతుక రేణయ్య, అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆల్లెం బాల్ లింగం నియమామికం



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ నూతన కార్యవర్గం నియమిస్తూ ఉత్తీర్ణులు జారీ చేశారు . చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అల్లెం బాల్ లింగం గారిని సేవలు గుర్తించి నూతన తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు గా నియమామిక పత్రం అందజేశారు.

ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది పద్మశాలి జాతి చైతన్యం కోసం కృషి చేస్తానని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా బాల్ లింగం పద్మశాలి సంఘంనికి ఎన్నో సేవలు కృషి చేశారు. చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని అన్నారు నా నియమానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి బిక్షపతి గారికి చించు నాగభూషణం ,బింగి రాములు చిట్టిపోలు శ్రీధర్ ఎలిమినేటి కుమార్ ఆంజనేయులు కనకరాజు సహకరించిన అందరికీహృదయ పూర్వక అభినందనలు తెలిపారు.